# రష్యా నాయకులారా! జెక్ సీమను ఏమి చేస్తారు?

## కాఠిన్యాన్ని, అనౌచిత్యాన్ని ప్రదర్శించారా ఫలితం స్వదేశంలోనే ప్రత్యక్షమవుతుంది!

రష్యా నాయకులారా! జెక్ సీమను ఏంచేస్తారు? ఒకమార్పు జరిగేనరికి ఇంత ఆందోళనా?

మీ బాధను మేమెరుగుదుము. మీరు ఖైదీలు. మీకింతలో విమోచనంలేదు. మీ వంటివారు విముక్తులవుతుంటే మీకేమీ తోచడంలేదు.

హంగరీలో చేసిన ఘాతుకమే, జెక్ సీమలో ప్రత్యక్షమైనది. దానికి బాధ్యులు మీరేగదా!

హంగరీలో విప్లవాన్ని మొదట తెచ్చింది కమ్యూనిస్టులే. ఆ పిమ్మట జంట పట్టాలు తప్పి, అనేకమందిని చంపాలనుకునే నరంలేనివారిని చంపడం జరిగింది. అట్టి చర్యలు ప్రభుత్వాలు జరిపినా, ప్రజలు మూకలు చేసినా క్షంతవ్యములు కావు.

కాని, నాగీ వచ్చి ప్రపంచ సంస్థకు విజ్ఞప్తి చేసినప్పుడు నెమ్మదిగా మీరు ఆలోచించివుంటే, కథ ఇంతవరకు వచ్చేది గాదు. పైగా యుగోస్లావియా ఆశ్రయం నుంచి అభయమిచ్చి నాగీని తీసుకునివెళ్ళి 'హత్య' చేసినారు. మిమ్ములను సభ్య ప్రపంచంలో ఎవరు నమ్ముతారు?

అందువలన, మీతో సంప్రదించకుండానే మీ ప్రదర్శ ఎవరిదారినవారు పోతున్నారు.

మీ చిత్తశుద్ధిని మేము శంకించము. మీ 'సిద్ధాంతం' కోసం ఏ కట్టు అవసరమని మీరు భావించారో, అది మీకూ మీ సిద్ధాంతాన్ని అనుసరించే వారికీ ముఖ్యమని మీ అభిప్రాయం, విశ్వాసం, నిశ్చయం.

మీరు సంతోషంగా ఒక 'ధర్మం' కోసం కట్టుబడిపోయినారు. అందువలననే మిమ్ములను ఖైదీలని మేమన్నది! అన్యథా మా తాత్పర్యంకాదు.

కాని, కాలం మారింది. సిద్ధాంతం కోసం జనం శాశ్వతంగా జీవించరు, జీవించలేరు. సిద్ధాంతమే, మారిపోయే పరిస్థితిలో, వర్ధిల్లుతూ పోతుంది.

ఈ లోకంలో మునుపు సిద్ధాంతాలకన్నిటికీ ఇట్టి పరివర్తన కలిగింది. ఐతే, తమ సిద్ధాంతం అటువంటిదికాదని-అన్ని లోకంతీరును వర్ణించినదని – లోకాన్ని మార్చివేసే పథకం తమదని 120 ఏండ్ల క్రిందట ఒక ఘోషణా పత్రంలో మీ పరమగురువులు వల్కినసంగతి మాకు జ్ఞాపకం లేకపోలేదు. ఎక్కడ తమ సిద్ధాంతం గట్టిగా వలికిందో అక్కడ వారు మారే జరిగింది. కాని అందులోనుంచి మార్పును కోరేసమయం వచ్చింది. మీ సిద్ధాంతం ఈ మార్పుకు కోరే వర్ధిల్లికి లొంగక తప్పదు.

ఆ మార్పుకు జెక్ సీమ ప్రతీక. దానిని సాధ్యమైనంత సంకుచితపరచి మార్పేమీ లేదనే అభిప్రాయాన్ని కలిగించి, సిద్ధాంత పారిశుద్ధ్యాన్ని కాపాడుకుందామని మీ తాపత్రయం.

మా దేశాన్ని గమనించి మీరు పాఠం నేర్చుకోండి. భారతీయులు గాంధిని అమలు జరపలేరు. అట్లే కమ్యూనిస్టులిక మార్క్స్-లెనిన్ పథకాలకు కట్టుబడి వుండలేరు.

జెక్ సీమ పట్ల మీరే మాత్రమైనా కాఠిన్యం, అనౌచిత్యం ప్రదర్శించారా, దాని ప్రభావం మీకు స్వదేశంలోనే ప్రత్యక్షం అవుతుంది.

గాలి ఏవైపుకు వీస్తున్నదో గమనించారా? ఉదా:- మూడు కమ్యూనిస్టు రాజ్యాలు వరల్డ్ బ్యాంక్ (World Bank) లో త్వరలో సభ్యులు కానున్నవి. యుగోస్లావియా ఇదివరకే చేరివున్నది. రుమేనియాతో సంప్రదింపులు జరుగుతున్నవి. జెక్ సీమకూడా చేరవచ్చునని అనుకుంటున్నారు.

### లోకవృత్తం

రష్యా వర్ధానీ! నీవూ, నీ రక్షణమంత్రి జెక్ సీమలో చర్చిస్తూ వున్నప్పుడే–వరన్పర రక్షణ సన్నాహాలను కట్టుదిట్టం చేసుకునే విషయమై సంభాషిస్తున్నప్పుడే, రుమేనియా ఏమన్నది? నాటో వద్దు–వార్సా పాక్టు వద్దు–పోపొమ్మన్నది. దేగాల్ నరకను ప్రశంసించింది. ఫ్రాన్స్– రుమేనియాలు కలిసి యూరప్ శాంతిని కాపాడదలచినట్లు సంయుక్త ప్రకటన వెల్వడించింది.

యుగోస్లావియా మీతో ఇప్పటికీ పూర్తిగా ఏకీభవించలేకపోతున్నది. నానా రాజ్యకూటమిని అలీనవు బృందంగా తయారుచేసి, బహుశా తృతీయశక్తిని మార్షల్ టిటో సిద్ధం చేస్తాడేమో?

ఆ సీమలో కమ్యూనిస్టురాజ్యం చెక్కు చెదరకుండా వున్నది. కాని అందులో వచ్చిన మార్పులో? కమ్యూనిస్టు పత్రికలు కావలెనంటే ప్రయాసపడవలెను. మిగిలిన పత్రికలన్నీ బాహాటంగా, స్వేచ్ఛగా అందరికీ లభ్యంకాగలవు. క్రమేపీ బ్రిటిష్ ప్రజల వలె ఆ సీమలో ప్రజలు బహుపోతున్నారని వినికిడి. ప్రభువులను ఆక్షేపించినా బాధ లేదు. తడిగుడ్డ 'మడి' వదలి అదేశంలో కమ్యూనిజం పొడిగుడ్డ 'మడి'కి వచ్చింది. అంతట 'ఇస్త్రీమడతల'లోకి వచ్చింది. హాయిగా వున్నారు జనం. రాజ్యానికి భయంలేదు. కనకనే నిశ్చింతగా లార్డ్ టిటో ప్రపంచపర్యటన చేస్తూవుంటాడు. అతడు నిండుకుండ.

అతడివద్ద, రష్యా నాయకులారా, అనేకమైన అంశాలలో మీరు నేర్చుకొనదగిన విషయాలున్నవి. అంతేగాని మీ అంకెలను జెక్ సీమ అదరిస్తుందనేది కల్ల.

జెక్ కమ్యూనిస్టులు సామ్యులు, స్వతంత్రులు, ఆలోచనాపరులు, బుద్ధిమంతులు. వారి వాంఛను మీరు సహృదయులై అర్థంచేసుకొని, వారి ప్రయోగాన్ని పరిశీలించండి. వారిని వెనుకకు మరలించే విధానాన్ని అనుసరించకండి.

• • •

జెక్ గొడవ రష్యాను వేధిస్తున్నది. వియత్నాం బాధ అమెరికన్లనూ రష్యన్లనూ వేధిస్తున్నది పారిస్ చర్చలు ఫలించడం లేదట. ఐనా, అసహాయ శూరుడైన జాన్సన్ ఇంకను మాస్కో వెళ్ళి, కోసిగిన్ సమక్షంలో ఉత్తరవియత్నాం హో-చి-మిన్ తో చేతులుకల్పి, సంభాషించి, సమస్యను పైసలా చేస్తాడని అంటున్నారు. ఎంతటికైనా తగును!

అలనాడు క్యూబాలో క్రుశ్చేవ్ సంపాదించిన చారిత్రకఖ్యాతిని ఈనాడు వియత్నాంలో ఆర్జించి తన రాజకీయ జీవితాన్ని అదిరంగా ముగింపుచేసుకోవలెనని జాన్సన్ తలంపు కాబోలు!

• • •

మన వేధింపు పొరుగుననే వున్నది. పొరుగు పగ మహాచెడ్డదిగదా!

ఈ పగ అనే పొగ రాజడానికి మన నేస్తం అమెరికా (మనకు మిత్రులు కానివారెవరు?) చక్కగా తోడ్పడుతున్నదని ఆదేశంలోని శాసనమండలిలో బుద్ధిమంతులైనవారు పేర్కొన్నారు. కామిన్యర పోతే ఫ్రాన్స్ వద్ద, చైనావద్ద పాకిస్తాన్ కొంటే?-అని ప్రభుత్వాధికార్లువేసే చిక్కుప్రశ్నకు సమాధానంగా విజయలక్ష్మి ప్రశ్న వేస్తున్నారు: 'మనవద్ద పొందినపిమ్మట ఆ సీమలతో బేరం పెడితేనో?'

—కొరవ 8 వ పేజీలో

# వారం వారం

దేశ త్రిమూర్తి

* హరియానా ఫలితం పలుకుబడిగలవారిలో ఒక శాఖకు విజయం
* కేరళ 'కుట్ర' సఫలమైతే...
* అణ్ణాదురై – చిన్నాదురై
* అబ్దుల్లా నిజస్వరూపం వెల్లడైంది!

హర్యానా ఫలితాల తాత్పర్యం? పరిణామం?

1967 ఎన్నికలఫలితాల తాత్పర్యం, పరిణామాలవలెనే ఇది వుండబోతది.

ఆనాటి ఓటు ప్రతిపక్షాలకెంత అనుకూలమో, ఈనాటిఓటు కాంగ్రెస్‌పార్టీకి అంతే అనుకూలం. ఆనాడు ప్రతిపక్షాలను ఒక్కమ్మడిగా జనం అభిమానించలేదు, కాని కాంగ్రెసును పడగొట్టినారు. ఈనాడు హర్యానాలో ఓటర్లు కాంగ్రెసును అభిమానించి, ప్రతిపక్షాలను పడగొట్టలేదు.

మనదేశంలో ఓటర్ పల్లెటూళ్ళలో యేవిధంగా బ్రతుకుతున్నాడో, ఎవరి పలుకుబడికిలోనై అవ్యక్తి వర్తించడం జరుగుతున్నదో గమనిస్తే ఓటువిలువ తెలుస్తుంది. అట్టి విలువపై గంతులేసేఅభ్యర్థులను ఏమనవలెనో తెలియకున్నది.

ఎన్నికలలో అభ్యర్థులు వ్యయంగా తమ పలుకుబడిద్వారా ఓటర్లను తిప్పుకునే దానికిచేసేచర్యలు అందరికీతెలిసినవే. ఇనప్పటికీ అట్టి ఎన్నికలఫలితాలు ప్రజావాణిని స్పష్టీకరించినవని ప్రకటించడం సబబా?

అది ప్రజావాణికాదే, పలుకుబడివాణి!

ఒకవ్యాధు పలుకుబడితో నిమిత్తం లేకుండా ఒకానొకఆవేశంలో స్థానికంగా పోలింగ్ సంభవం. కాని అట్టి సంఘటన అతి అరుదు!

పలుకుబడిగలవారు యెందుకు ఒక అభ్యర్థిని అభిమానిస్తారు, మరెందుకు మరొకరిని తోసివేస్తారు? – అనే అంశం హేతువాదానికి నిల్వదు. ఏదో ఒకవిధమైన దురభిమానం లేక విపరీతమైన ప్రీతి, ఎదటిగ్రూప్ గ్రామంలో బలపరచేవ్యక్తిపై

—కొరవ 11 వ పేజీలో




# క్షణక్షణం విఫలమవుతున్న విద్యుచ్ఛక్తి సరఫరా!

## పల్లెల్లో అలజడి: కిరోసిన్ కరవు

ఎండాకాలంవస్తే పల్లె ప్రజలను వేధించుకతినే ముఖ్యసమస్య విద్యుచ్ఛక్తి అవిందర సరఫరా. ఉత్తరాదివాళ్ళకు వేసవి కాలం-వానాకాలం అనే తేడా లేకుండా యిది నిత్యానుభవమనుకోండి! 365 రోజుల్లో నెల్లూరులో విద్యుచ్ఛక్తి విఫలం కాని రోజంటూ ఒకటి వుంటుందా అని మా అనుమానం. వుండదు అని ఖచ్చితంగా చెప్పవచ్చు. పట్టణాల్లో అనుభవంకూడా ఇదే అయినా, ఎండాకాలం వచ్చినవుడు కాని ఆ యిబ్బంది, అబాధ వారికి పూర్తిగా తెలియదు. తక్కినప్పుడుపోతే దీపాలు, ఫానులు వగైరాలకు మాత్రమే ఇబ్బంది. ప్రొద్దుపోయేటప్పటికి ఎటూ సరఫరా వస్తుందికాబట్టి, రాత్రిపూట దీపాలకు అవస్థలేదు. కాని వేసవివస్తే పల్లెల్లో విద్యుచ్ఛక్తి వుపయోగం వ్యవసాయానికే ప్రధానంగా వుంటుంది. ఆ వేసవిలోనే సరఫరా అందరైపోతే, రైతు నెత్తినోట బాదుకోక తప్పదు.

ఇటీవల చూస్తున్నాం- విద్యుచ్ఛక్తి విఫలం కాని క్షణం వుండడంలేదంటే నమ్మండి. మొన్నొకరోజు ఈ విలేఖరి లెక్కిస్తూ కూర్చుంటే పది నిమిషాలలో కాపోలు ఐదుసార్లు పోయింది. ప్రతి పది నిమిషాలు ఈ విధంగానే వుంటుందని చెప్పముకాని, క్షణక్షణానికి పోతూ వస్తూ రైతులను వేధించుకతింటున్నదని మాత్రం చెప్పకతప్పదు.

వ్యవసాయం ఇప్పుడు విద్యుచ్ఛక్తిమీద ఆధారపడివుంది. విద్యుచ్ఛక్తి వుంటేనే పైర్లు, పంటలు. వానాకాలంలో విద్యుచ్ఛక్తి వున్నదా లేదా అని విచారించేవాడు వుండడు. ఎండాకాలంవస్తే ఏ క్షణంలో పోతుందో ఏమోనని ఆందోళన చెందనివాడూ వుండడు. ఫిల్టర్ పాయింట్లు, లిఫ్ట్ ఇర్రిగేషన్లు ఎక్కువైపోయాయి.




వేసవిలో ఎడగారుపైర్లన్నీ విధిక్కిందనే వేయబడతాయి. ఇదీగాక జనవరి తర్వాత వేసేపైర్లకుకూడా కొంతవరకుఇదే ఆధారం. ఇక తోటలకు సరేసరి. ఈ పరిస్థితుల్లో తరచు విద్యుచ్ఛక్తి విఫలమవుతుంటే, రైతుకు ఎంతకష్టమో, ఎంతఖర్చో, ఎంత నష్టమో వూహించండి. ప్రతిమోటారువద్దా ఇరవైనాలుగు గంటలూ ఒకమనిషి శవజాగరంవలె కనిపెట్టుకొని వుంటేకాని, మోటారు పనిచేసే అవకాశముండదు. తరచు సరఫరా విఘాతం కావడంవల్ల మోటార్లు చెడిపొయ్యేవిషయం అటుంచి; రెడ్డొచ్చె మొదలాడు అన్నట్లు. పారింది ఆగిపోయి మళ్లా పారిందే పారవలసి

—కొరవ 12 వ పేజీలో

# కూనిరాగాలు



లోకలిస్ట్

## నానావిధ సాంస్కృతిక విషయాలు

వేసవి సెలవులకు పేదకు ద్రార్యామణితోకూడా మద్రాసుకు వెళ్ళినా. మామూలు మాదిరిగా సినిమాలు చూల్లేదు, బీచ్ కెళ్ళలేదు, మౌంట్‌రోడ్డమ్మట కాళ్ళరగా విహరించనూలేదు. ఎక్కడికెళ్ళినా 'లోకలిస్టు' ను నెల్లూరు విషయాలే వెంటాడుతుంటాయని ప్రత్యేకించి చెప్పనక్కరలేదనుకొంటాను. అనేకానేక నెల్లూరు పాతవిషయాలను మెదడులో గూడుకట్టించుకుని మరీవెళ్లాను మద్రాసుకు.

కవిత్రయ జయంతులపేర 50 ఏళ్ళుగా దాదాపు నిరంతరాయంగా జరుగుతున్న సాహిత్యసభలకు సంబంధించి వొక సమగ్రగ్రంథం వెలువరించాలనేకృషిలో ప్రోగ్రెసివ్ యూనియన్‌వారు కొంతకృషి జరుపుతున్నారు. 1915 లో స్వర్గీయ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు తిక్కన జయంతిసభలో ప్రారంభకులుగా వచ్చి వుపన్యసించారు. తదాదిగా ఎందరెందరో పండితులు, కవులు, వేత్తలు కవిత్రయ భారతవిశేషాలపై ప్రసంగించారు.

వెల్చేర్ల వెంకటశాస్త్రి, శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, నాగపూడి కుప్పుస్వామయ్య, మల్లంపల్లి సోమశేఖరశర్మ, సి. ఆర్. రెడ్డి, పానగల్లు రాజా, కాశా సుబ్బరాయశాస్త్రి, వేదం వెంకటరాయశాస్త్రి కవికోకిల, విశ్వనాథ, జాషువా, పింగళి లక్ష్మీకాంతం, పి. వి. రాజ

—కొరవ 7 వ పేజీలో

## వార్షికోత్సవాలు

# 'విడవలూరు విచిత్రం'

### —చూడవచ్చిన ఆరుద్ర

ఆరుద్రగారు అలిసిపోయినట్లు అన్నారు-విడవలూరు విచిత్రం - అని. నిజమేమరి. విడవలూరు సంపన్నమైన గ్రామమే అయినా వాకవిధంగా చాల చిన్న వూరే. అరువేలకుమించి జనాభా లేకపోయినా యిప్పుడిగా అనేక ప్రతిపయోగ సంస్థలు, సౌకర్యాలు ఏర్పడ్డాయి. మనుషుల అనువతి, పశువుల అనువత్రి- పంచాయతీ రాజ్యం పుణ్యాన అనేక గ్రామాల్లో వెలసినట్టే యిక్కడా వెలసినాయి. హైస్కూలు, ఇకరెంటు, ఫోను, రోడ్డు సౌకర్యాలుకూడా ఏర్పడ్డాయి. ఒక సినిమాహాలుకూడా వెలసింది.

ఇంతచిన్నవూరే అయినా ఏకంగా వాకప్రభుత్వకాలేజీ ఏర్పడింది, శ్రీ పొన్నలూరు రామచంద్రారెడ్డిగారి పుణ్యాన. ఇంతవరకు పెద్ద విచిత్రమైన విషయమేమీ లేకపోవచ్చు.

ఇక విచిత్రమైన అంశమల్లా -యీ కుగ్రామంలో ఇంగ్లీషు కాన్వెంటుస్కూలు

— కొరవ 12 వ పేజీలో


सुफला

ఎటువంటి పంటకైనా
ఎటువంటి భూమికైనా

సుఫల
20 : 20
(ట్రాంబేవారి సరికొత్త మిశ్రమ ఎరువు)

సుఫలలో ఏమున్నది?

**నత్రజని 20 శాతము - ఇందులో**

- 48 శాతము నైట్రేట్ రూపంలో ఉండి వెంటనే మొక్కలు సవకంగా పెరగటానికి తోడ్పడుతుంది.
- 52 శాతము అమోనియా రూపంలో పెరిగే పంటకు సహాయపడి వృద్ధిచేస్తుంది.

**ఫాస్ఫేటు 20 శాతము**

- నూటికి నూరుపాళ్ళు సంపూర్ణంగా వినియోగం అవుతుంది. అందులో 30 శాతం వెంటనే నీటిలో కరిగి మొక్కలు వెంటనే పీల్చుకునే రూపంలో వుంటుంది.

**ఇతర పోషక పదార్థములు –**

- మెగ్నీషియం – మెగ్నీషియం ఆక్సైడ్‌గాను దాదాపు 1.75 శాతము.
- గంధకం – సల్ఫర్ ట్రైఆక్సైడ్‌గా 1 శాతము.
- కాల్షియం – కాల్షియం ఆక్సైడ్‌గా 14 శాతము.

★ ఆంధ్రరాష్ట్రంలో ప్రతిచోటా అనుమతి పొందిన మా స్థానిక డీలర్లవద్ద సమృద్ధిగా లభిస్తుంది ★
★ ఉచిత భూసార పరీక్షకు, వ్యవసాయ విషయాల సలహాలకు క్రింది చిరునామాకు వ్రాయండి ★

ప్రాంతీయ ఆఫీసు:-

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ట్రాంబే యూనిట్,

5-10-173, ఫతేమైదాన్ రోడ్డు, హైదరాబాద్ - ఫోన్ - 37616.

